సహదేవరెడ్డికి మాజీ ఎమ్మెల్యే కంచర్ల పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ సిటీ, ఏప్రిల్ 16 : కనగల్ మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి మాతృమూర్తి వంగాల రాములమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి లచ్చగూడెం వెళ్లి రాములమ్మ మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో మాజీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కటికం సత్తయ్యగౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కనగల్ మాజీ ఎంపీపీ కరీంపాష, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, జీయడపల్లి సింగిల్‌విండో చైర్మన్ దోటి శ్రీనివాస్, బల్గూరి మల్లయ్య, రామగిరి శ్రీధర్‌రావు, కడారి కృష్ణయ్య, జొన్నటగడ్డ శేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నర్సరీల ఏర్పాటులో ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

● జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

త్రిపురారం, ఏప్రిల్ 16 : మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది నర్సరీల ఏర్పాటులో ప్రత్యేక శ్రద్ధ వహించాలని జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కునిరెడ్డి విజయకుమారి అధ్యక్షతన బుధవారం మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవికాలంలో నీటి ఎద్దడి రాకుండా చూడాలని, గ్రామగ్రామాన నర్సరీల ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉందన్నారు. సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, కోడిరెక్క రాజేంద్రకుమార్, సంప త్, నవీన్, జాఫర్, పరంధాములు, కృష్ణ, వలీ, రజియాసుల్తానా, పద్మ పాల్గొన్నారు.

ఆదివాసుల హత్యాకాండకు వ్యతిరేకంగా 19న సదస్సు

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు సుబ్బారావు, సుధాకర్‌రెడ్డి

మిర్యాలగూడ టౌన్,ఏప్రిల్16 : మధ్య భారతదేశం అటవీ ప్రాంత ఆదివాసుల హత్యాకాండకు వ్యతిరేకంగా ఈ నెల 19న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే ఉమ్మడి జిల్లా సదస్సుకు పౌర ప్రజాస్వామ్యవాదులు హాజరై జయప్రదం చేయాలని మానవ హక్కుల వేదిక సీనియర్ నాయకులు పి.సుబ్బారావు పిలుపునిచ్చారు. మిర్యాలడగూడలో బుధవారం సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్య భారతంలో ఉన్న 19రకాల ఖనిజ సంపదను బడా కార్పొరేట్లు, పెట్టుబడిదారులకు దోచిపెట్టే ప్రయత్నం చేస్తున్న ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి, అతనికి వత్తాసు పలుకుతున్న కేంద్రంలోని మోదీ, అమిత్ షాల తీరును ఆయన ఖండించారు. కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ సుధాకర్‌రెడ్డి, డీటీఎఫ్ నాయకులు వై.భిక్షమయ్య, డి.గణేశ్, ముస్లి విద్యావంతుల వేదిక నాయకులు మౌజంహుస్సేన్, ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు బి.రామ య్య, కిరణ్మయి, కుందా శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొత్త పైపులైన్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు

● నమస్తే తెలంగాణ కథనానికి స్పందించిన అధికారులు

తిరుమలరాయినిగూడెంలో శిథిలావస్థలోకి చేరిన పైపులైన్ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న అధికారులు

శాలిగౌరారం, ఏప్రిల్16 : మంచినీటి సమస్యను తీర్చేందుకు కొత్త పైపు లైన్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌చార్జి ఏఈ నరేశ్, మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ ఏఈ నితిన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని తిరుమలరాయినిగూడెంలో మంచినీటికి ఇక్కట్లు అనే శీర్షికన నమస్తే తెలంగాణ దిన పత్రికలో బుధవారం వార్త ప్రచురితమైంది. దీనికి స్పందించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి జ్యోతిలక్ష్మి మంచినీటి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వెంటనే అధికారులు పంచాయతీ కార్యదర్శి దొంతూరి శ్రీకాంత్‌తో కలిసి గ్రామాన్ని సందర్శించారు. శిథిలావస్థలోకి చేరిన పైపులైన్ ప్రదేశాన్ని పరిశీలించారు. కొత్త పైపులైన్ నిర్మాణం కోసం ఎస్టిమేషన్ వేసి త్వరగా మంచినీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామానికి సరఫరా అయ్యే ఒక్క బోరు చెడిపోవడంతో దానికి కూడా మరమ్మతులు చేపట్టి సమస్య లేకుం డా చూస్తామన్నారు. పంచాయతీ సిబ్బంది వడ్లకొండ నగేశ్, చిలుకూరి వెంకన్న, బండ వీరయ్య ఉన్నారు.

పోషకాహారంపై విద్యార్థులకు అవగాహన

రామగిరి, ఏప్రిల్ 16: భారత ఆహార సంస్థ ఆధ్వర్యంలో నల్లగొండలోని రామగిరి ప్రాథమిక పాఠశాలలో బుధవారం పోషకాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. బలవర్ధక ఆహారం లభించే పదార్థాలు, బియ్యం తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డివిజనల్ మేనేజర్ సువీన్‌కుమార్, అధికారులు బిల్ల శ్రీనివాస్‌రావు, కేఎస్‌కే ప్రసాద్, ఆదిమళ్ల శంకర్, హెచ్ఎం శ్యాంసుందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు వసతులు కల్పించాలి : ఎంపీడీఓ

శాలిగౌరారం, ఏప్రిల్ 16 : మండు వేసవిలో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో సరైన వసతులు కల్పించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జ్యోతిలక్ష్మి అన్నారు. మండలంలోని వల్లాల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం ఆమె పర్యవేక్షించారు. కూలీలతో మాట్లాడారు. కొలతల ప్రకారం పని చేయాలని, ఎండ తీవ్రత పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆమె వెంట ఈసీ వెంకటాచారి, టీఏ నరేశ్, విక్రమ్, కృష్ణ ఉన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE. AT NALGONDA

EA No. 1/2024 in EP : 98/2005
in
OS No. 97/2005

Between : **BOYAPALLY YADAIAH**
....Pepetioner/DHR/Plaintiff
And
Thatikonda Malla Reddy (Since Died, trough his LRS).. i.e.JDR No. 2 to6.
...Respondents /JDrs/Defendants.

To
1).Thatikonda Lalitha @ Peddireddy Lalitha D/o. late Mallareddy (W/o.Peddireddy Ramreddy) age :44 years, Occ ; Agri, R/o. Pannalgudem, H/o. Nakrekal Town, Nalgonda Dist... i.e.JDR No.3
2). Thatikonda Anitha D/o Late Mallareddy, age : 31years, Occ: House hold, R/o. Venkatadripalem Vill,Pajjur G.P., Thipparty Mandal, Nalgonda Dist... i.e. JDRs 4 & 5.

Whereas the above named DHR Boyapally Yadaiah has made application to this court, that you are hereby warned to appear in this court in persion or by the pleader duly instructed on 28th day of April 2025, at 10-00 "O" clock, in the forenoon to show cause against the application. Faliing where in the said application will be heared and determines exparte.

// By order of the Hon'ble Court//
Md. NAZEERUDDIN
Advocate, Nalgonda, Cell : **7013047887**

పెండ్లిపాకల రిజర్వాయర్ ముంపు రైతుల అభిప్రాయాల సేకరణ

మాల్, ఏప్రిల్ 16 : పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో పునారావసం కోల్పోయిన గుడితండాకు చెందిన నిర్వాసితుల అభిప్రాయాల సేకరణను బుధవారం ఆర్డీఓ రమణారెడ్డి నిర్వహించారు. చింతపల్లి మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామ శివారులో గల 287 ఆక్సైన్డ్ భూమి ఆర్‌అండ్‌ఆర్ సెంటర్ కోసం కేటాయించిన భూసేకరణ చేసి పురావాసం కోల్పోయిన నిర్వాసితులకు అప్పగించేందుకు అభిప్రాయాల సేకరణ చేపట్టారు. ఆయన వెంట తాసీల్దార్ రమాకాంత్ శర్మ, ఆర్ఐలు ఉన్నారు.

పోలేపల్లిలో 19న వైద్య శిబిరం

చందంపేట, ఏప్రిల్ 19 : నల్లగొండ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19న చందంపేట మండలంలోని పోలేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు చందంపేట ఎస్ఐ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెడికల్ క్యాంప్‌లో ప్రముఖ హాస్పిటల్ వైద్య నిపుణులతో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పునరావాస కేంద్రాలకు స్థలం గుర్తించాలి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

మర్రిగూడ : సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

చండూరు : శివన్నగూడెం రిజర్వాయర్ కింద ముంపునకు గురయ్యే గ్రామాల స్థానంలో ఏర్పాటు చేయనున్న పునరావాస కేంద్రాలకు రెండు రోజుల్లో స్థలాన్ని గుర్తించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె చండూరు ఆర్డీఓ శ్రీదేవి, దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డితో వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా శివన్నగూడెం రిజర్వాయర్‌లో చర్లగూడెం, వెంకేపల్లి తండాలు ముంపునకు గురవుతుండగా వీటి స్థానంలో పునరావస కేంద్రాల నిర్మాణానికి సుమారు 80ఎకరాల స్థలం అవసరం ఉన్నట్లుగా గుర్తించినట్లు రెవెన్యూ అధికారులు కలెక్టర్ దష్టికి తీసుకువచ్చారు. ఇందుకు ఆమె స్పందిస్తూ రెండు రోజుల్లో స్థలాన్ని గుర్తించి ప్రతిపాదనలు పంపించాలని అదేశించారు. అదే విధంగా తాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చండూరు ఆర్డీఓ కార్యాలయానికి ఇన్చార్జ్‌ను మంజూరు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో తాసీశీల్దార్ దశరథ, రెవె న్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలి

మర్రిగూడ : ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని, గర్భిణులు, పుట్టిన బిడ్డల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. బుధవారం మండలంలోని సీహెచ్‌సీ, ఎంపీడీఓ కార్యాలయాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట చండూరు ఆర్డీఓ శ్రీదేవి, తాసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీడీఓ జీసీ మునయ్య ఉన్నారు.

వేసవి శిక్షణ శిబిరం సద్వినియోగం చేసుకోవాలి : డీఈఓ

రామగిరి, ఏప్రిల్ 16 : జిల్లా బాల భవన్ ఆధ్వర్యంలో ఈ నెల 25నుంచి జూన్ 5వరకు నిర్వహించే ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఈఓ బి.భిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల బోయవాడలో శిబిరం నిర్వహిస్తున్నట్లు, అల్లికలు, శాస్త్రీయ నృత్యం, చిత్రలేఖనం, బ్యూటీషియన్ కోర్సులు నేర్పిస్తారని పేర్కొన్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణ ఉంటుందని, పూర్తి వివరాలకు బాల భవన్ పర్యవేక్షకుడు నాగార్జునను 9440440939, 6304743121 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

నేడు చింతపల్లిలో భూ భారతిపై అవగాహన సదస్సు

మాల్, ఏప్రిల్ 16 : కలెక్టర్ ఇలా త్రిపాఠి అదేశాల మేరకు నేడు చింతపల్లి తాసీల్దార్ కార్యాలయం ఎదుట భూ భారతిపై రైతులు, ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తాసీల్దార్ రమాకాంత్ శర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, కలెక్టర్ ఇలా త్రిపాఠితోపాటు పలు శాఖల అధికారులు, ప్రముఖులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9గంటలకు సదస్సు ప్రారంభమవుతుందని తెలిపారు.

పరామర్శ

మిర్యాలగూడ, ఏప్రిల్ 16: పట్టణంలోని షాబునగర్ 34వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి దైద వెంకటేశ్ మామ జొన్నపాల తిరుపతయ్య వృద్ధాప్యంతో బుధవారం మృతి చెందారు. మిర్యాలగూడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ షాబునగర్‌లో తిరుపతయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఎండీ షోయబ్, శివనాయక్, సామేలు తదితరులు ఉన్నారు.

శాలిగౌరారం మండలంలో 900 ఎకరాల్లో పంట నష్టం

శాలిగౌరారం, ఏప్రిల్ 16 : ఇటీవల మండలంలో కురిసిన భారీ వర్షంతో పాటు ఈదురుగాలులకు జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసినట్లు మండల వ్యవసాయాధికారి సౌమ్యశృతి బుధవారం విలేకరులకు వెల్లడించారు. వరి 800 ఎకరాలు, మొక్కజొన్న 30 ఎకరాలు, నిమ్మతోట 80 ఎకరాల్లో నష్టం వాటిల్లినట్లు ఆమె తెలిపారు. ఈ నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

యువతి ఆత్మహత్య

నీలగిరి, ఏప్రిల్16 : నల్లగొండ మాన్యంచెల్క ప్రాంతంలోని యువతి ఉరేసుకొని ఆత్మహ్యాతకు పాల్పడింది. నల్లగొండ వన్‌టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మాన్యంచెల్కకు చెందిన కత్తుల రూప, ఎల్లయ్య వంట పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారికి ఇద్దరు కుమార్తెలు కాగా పెద్ద అమ్మాయి వివాహం కావడంతో ఆమె అత్తారింటికి వెళ్లిపోయింది. చిన్న కూతురు మాధురి(26)కి కొద్ది రోజుల క్రితమే వివాహం నిర్ణయించారు. ఎప్పటిలాగే ఎల్లయ్య, రూప బుధవారం ఉదయం వంట పనినిమిత్తం వెళ్లగా ఇంట్లో ఎవరూ లేకపోవడంతో మాధురి ఫ్యాన్‌కు ఉరివేసుకుంది. తల్లి రూప ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

నకిలీ షూరిటీ పెట్టినందుకు జైలు శిక్ష, జరిమానా

నీలగిరి, ఏప్రిల్16 : కోర్టులో ముద్దాలను విడిపించేందుకు నకిలీ షూరిటీలు పెట్టినందుకు ఆరునెలల జైలు శిక్ష, రూ.4 వేల జరిమానా విధించినట్లు నల్లగొండ వన్‌టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. 2008లో మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డకు చెందిన నేరస్తుడు మహమ్మద్ జుబేర్‌ను జైలు నుంచి బెయిల్‌పై విడుదల చేసేందుకు పాలడుగు అంజయ్య, పెద్దపంగా యేసు, పెద్దం చిన్న వెంకన్న నకీలీ పత్రాలు సృష్టించి శెట్టిపాలెం పంచాయతీ కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసి కోర్టులో సమర్పించారు. అప్పటి జ్యుడిషీయల్ ఫస్ట్‌క్లాస్ న్యాయమూర్తి రాజగోపాల్ విచారణకు ఆదేశించి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు దరఖాస్తు చేయడంతో అప్పటి ఎస్ఐ మజీద్ అలీకాన్ కేసు నమోదు చేసి ముగ్గురు నేరస్తులపై చార్జ్‌షీట్ వేయడంతో విచారణ జరిగి నేరం రుజువు అయినందున జేఎఫ్‌సీఎం ప్రిన్సిపల్ కె.శిరీషా శిక్ష విధించినట్లు సీఐ పేర్కొన్నారు.

నేడు నల్లగొండ పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నల్లగొండ సిటీ, ఏప్రిల్ 16 : నల్లగొండ పట్టణంలో 11 కేవీ విద్యుత్ లైన్ల కింద ఉన్న చెట్లను తొలగించేందుకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏడీఈ వేణుగోపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు శాంతినగర్ ఫీడర్. డీవీకే లెవెన్ ఫీడర్, ఎస్ఎల్‌బీసీ ఫీడర్ పరిధిలో గల మాన్యంచెల్క, లిటిల్ ఫ్లవర్ స్కూల్, శాంతినగర్, ముషంపల్లి రోడ్డు, హైదర్‌ఖాన్‌గూడ, రెహమత్‌నగర్, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, డీఎంహెచ్‌ఓ కార్యాలయం, రైతుబజార్, డీఈఓ ఆఫీస్, జూనియర్ కాలేజీ లైన్, సెయింట్ ఆల్ఫాన్స్ స్కూల్, జైల్ ఖాన ఏరియా, సిద్ధార్థకాలనీ, అబ్బాసియా కాలనీ, సాయినగర్, చైతన్యపురికాలనీ, గంధవారిగూడెం రోడ్డు, లూయిజ్‌నగర్, లెప్రసీ హాస్పటల్ రోడ్డు, గణేశ్ నగర్, దుప్పలపల్లి రోడ్డు తదితర ప్రాంతాల్లో సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

మిర్యాలగూడలో..

మిర్యాలగూడ టౌన్ : నేడు పట్టణంలోని పలు వార్డుల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని మిర్యాలగూడ ఏఈ రవీందర్‌రెడ్డి బుధవారం ఒకప్రకటనలో తెలిపారు.పట్టణంలోని 33/11 కేవీ ఎఫ్‌సీఐ సబ్ స్టేషన్ నుంచి వచ్చే హనుమాన్‌పేట ఫీడర్, అశోక్‌నగర్ ఫీడర్‌లలో లైన్ వర్క్ నడుస్తున్నందున ఉదయం 7 నుంచి 9గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఫీడర్ల పరిధిలోని హనుమాన్‌పేట, రెడ్డికాలనీ, నాగార్జున నగర్, డీమార్ట్, గాయత్రినగర్, మోడీ ప్రాపర్టీస్, ముత్తిరెడ్డికుంట, అశోక్‌నగర్, సంతోష్‌నగర్, వాసవి నగర్‌కు చెందిన విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

టీజీ సెట్ ఫలితాల్లో వెనిగండ్ల విద్యార్థి ప్రతిభ

నిడమనూరు, ఏప్రిల్ 16 : ఇటీవల ప్రకటించిన టీజీ సెట్ ఫలితాల్లో మండలంలోని వెనిగండ్ల గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ పాఠశాల నుంచి 10 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా ఏడుగురు విద్యార్థులు ఎం. దీక్షిత, ఎస్.మనస్విని, పి.శశిధర్, ఎం. భానుప్రకాశ్, ఎం. కీర్తన, సీహెచ్ రిషిత, ఎం. ప్రణతి సీట్లు సాధించారు. వీరికి ఉపాధ్యాయులు ఎం. రుక్మారెడ్డి, ఎల్. రవి కాంత్‌రెడ్డి, ఎ. విక్రమ్, ఏఏపీసీ చైర్మన్, సభ్యులు అభినందించారు.

మత్స్య సహకార సంఘంలో వారసుల పేర్లు నమోదు చేసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 16 : మిర్యాలగూడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో వారసుల పేర్లు నమోదు చేయాలని సభ్యులు చింతకాలయ సైదులు, నక్క సైదులు, కేసరి వీరప్రసాద్, దుండిగాల రామ్‌లు కోరారు. బుధవారం పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మిర్యాలగూడ మత్స్య పారిశ్రామిక సంఘంలో 246 మంది సభ్యులు ఉన్నారని, వీరందరూ చేపల వేటకు వెళ్లి కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. సంఘంలో కొంతమంది సభ్యులు చనిపోయారని, చనిపోయిన వారి స్థానంలో వారి వారసుల పేర్లు నమోదు చేయాలని తీర్మాం చేసి కాపీని జిల్లా మత్స్యశాఖ అధికారికి అందచేశామని తెలిపారు.

'దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు'

మునుగోడు, ఏప్రిల్16 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలని, దళారులకు అమ్మితే నష్టపోతారని చండూరు కమిటీ చైర్మన్ దోటి నారాయణ రైతులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని బీరెల్లిగూడెంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఏఈఓ పద్మజ, ఏపీఎం మైసేశ్వర్ రావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భీమనపల్లి సైదులు, సీసీ శ్రీనువాస్, ఏఈఓ మాధగోని నరసింహ, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

దళితులపై వివక్షతను రూపుమాపాలి

పెద్దవూర, ఏప్రిల్ 16 : దళితులపై జరుగుతున్న వివక్షతను రూపుమాపాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. మండలంలోని సంగారంలో బుధవారం కుల వివక్ష రూపాలపై సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల వివక్ష రూపాలపై త్వరలో ప్రతిఘటన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. దొంతాల నాగార్జున, దోరేపల్లి మల్లయ్య, మాతంగి దయాకర్, మాతంగి రాములు, గణేశ్, జానయ్య, పద్మ, జయమ్మ, లక్ష్మమ్మ, విమలమ్మ, కోటమ్మ, రాజు, గణేశ్ పాల్గొన్నారు.

ప్రమాదకర మురికి గుంటలు పూడ్చివేయాలి : సీపీఎం

రామగిరి, ఏప్రిల్ 16 : నల్లగొండలోని పెద్దబండ 20వ వార్డులో మురికి గుంటలు ప్రమాదకరంగా మారాయని సీపీఎం పట్టణ కమిటీ నాయకుడు గాదె నరసింహ తెలిపారు. బుధవారం వార్డు ప్రజలతో కలిసి ప్రమాదకరంగా ఉన్న మురికి గుంటలను ఆయన పరిశీలించారు. అధికారులు స్పందించి తక్షణమే గుంతలను పూడ్చివేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట వార్డు వాసులు బొజ్జ సైదులు, బచ్చలికూర పాపయ్య, బొల్ల బ్రహ్మయ్య, రాధాకృష్ణ ఉన్నారు.

'విజయ అకాల మరణం విప్లవోద్యమాలకు తీరని లోటు'

శాలిగౌరారం, ఏప్రిల్ 16 : సీపీఐఎంఎల్ న్యూడెమాక్రసీ నాయకురాలు కప్పల విజయ మరణం విప్లవోద్యమాలకు తీరని లోటని ఆపార్టీ రాష్ట్ర నాయకులు డేవిడ్‌కుమార్ అన్నారు. విజయ సంతాప సభ గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవస్థలో మార్పు కోసం జరిగే అనేక పోరాటంలో విజయ పాత్ర చాలా ఉందన్నారు. వేముల శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఇందూరి సాగర్, ఉదయగిరి, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి చిరంజీవి, ఉపేంద్ర, వెంకటేశ్వర్లు, చారి, రవి పాల్గొన్నారు.

'ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలి'

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

మిర్యాలగూడ, ఏప్రిల్ 16 : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు అంకెపాక జనార్దన్ అన్నారు. బుధవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికు ఫీల్డ్ అసిస్టెంట్లు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సేవలను ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎఫ్ ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, విధి నిర్వహణలో మృతిచెందిన ఎఫ్ఏల కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. చేకూరి మల్లేశ్, బొమ్మరబోయిన సైదులు, కడారి అంజయ్య, వేముల శ్రీనివాస్, రమణరాఎడ్డి, గోపాల్, ఆండాలు, పరమేశ్, రాఘవేందర్ పాల్గొన్నారు.

త్రిపురారం : త్రిపురారంలో కూడా ఎంపీడీఓకు బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్లు వినతిపత్రం అందించారు. మండల ఫీల్డ్ అసిస్టెంట్ల ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, విష్ణుకుమార్, కమలమ్మ, సైదులు, వెంకన్న, ఆంజనేయులు, లచ్చిరాంనాయక్ పాల్గొన్నారు.

100 పడకల ఆస్పత్రితో మెరుగైన వైద్య సేవలు

● ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్‌లో 100 పడకల ఆస్పత్రి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, ఏప్రిల్ 16 : వంద పడకల ఆస్పత్రితో నకిరేకల్, కేతేపల్లి, శాలిగౌరారం, తిప్పర్తి మండలాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ పట్టణంలోని 100 పడకల ఆస్పత్రి నిర్మాణ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో రూ.1.70 కోట్లతో నిర్మించనున్న మురుగు కాల్వ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వీటీ కాలనీలో అగ్ని ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితుడు పజ్జూరి కృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి దుస్తులు ఇప్పించి నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందజేస్తామని హామీనిచ్చారు. రెండు నెలల్లో ఆస్పత్రి నిర్మాణ పనులు పూర్తి సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌగోని రజితాశ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ డి. బాలయ్య, పబ్లిక్ హెల్త్ విభాగం డీఈ మనోహర, ఈఈ జి. సత్యనారాయణ, కౌన్సిలర్ గాజుల సుకన్య, మాజీ ఎంపీపీ లింగాల వెంకన్న, కాంట్రాక్టర్ ఆలకుంట్ల రాజయ్య పాల్గొన్నారు.

ప్ర